శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి



**నెల్లూరు అర్బన్,డిసెంబర్11,ప్రభాతవార్త** సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు,సంబంధింత అధికారులకు అందజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు స్పందన అర్జీలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రోజుకి 3సార్లు ఎన్ని అర్జీలు వచ్చాయో చూడాలని సూచించారు.నిర్దిష్ట గడువులోపు అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టి,అర్జీలు పునరావృత్తం కాకుంఆ ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన అర్జీలను ముందుగా పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,డిఆర్వో లవన్న,జడ్పీ సీఈవో చిరంజీవి,జిల్లా సర్వే అధికారి హనుమాన్ప్రసాద్,డిఎస్ఓ వెంకటేశ్వర్లు,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కప్పరాళ్ళతిప్పలో రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు

**బిట్రగుంట, డిసెంబరు 11 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ కప్పరాళ్ళతిప్పలోని బొడెన్పేట తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పీట్ల మహేష్, చల్లా జోషిలు తెలిపారు.ఈ నెల 27 నుండి 31వ తేది వరకు జరగనున్న ఈ పోటీల్ని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి ప్రారంభిస్తారని ఇందులోని విజేతలకు 1,2,3,4 బహుమతులు కింద 75 వేలు, 50 వేలు,30 వేలు, 20 వేలు అందజేయనున్నట్లు తెలిపారు.మిగిలిన వివరాలకు బొడెన్పేట తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సంప్రదించాలని వారు కోరారు.

## పాఠశాల పర్యవేక్షణ



**వెంకటాచలం డిసెంబర్ 11 ప్రభాతవార్త** వెంక టాచలంలోని ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఎస్సీ ఆర్టీ డైరక్టర్ బి,ప్రతాప్రెడ్డి సోమవారం పాఠశాలను తనీఖీ చేశారు.ఈ నెల 16,17,18, తేదిలో రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వెంకటాచలం ఉన్నత పాఠశాలను సందర్శిస్తారని తెలిపారు. అయన వెంట విద్యా శాఖదికారి మదుసూద న్,ప్రదానోపాద్యాయలు బి,లత,సిఆర్పి మస్తానయ్య, సుబ్బరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపారాధన



**కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త** :కోవూరులోని గాంధీపార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో కార్తీకమాస ఆఖరి సోమవారం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 11 వేల నర్మద బాలలింగాలకు సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నేపాల్ నుంచి తీసుకువచ్చిన ఏకముఖి నుంచి 14 ముఖాలు గల రుద్రాక్షలతో కూర్చిన సిద్ధమాలకు కార్తీకమాస పర్వదినం సందర్భంగా రుత్వికులు ప్రత్యేకంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు మోహన్, హనుమారెడ్డి , రుత్వికులు సుబ్బయ్య స్వామి, మురళీస్వామి, వంశీ స్వామి, శేఖర్స్వామి, సుబ్బారావుస్వామి, ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్11,ప్రభాతవార్త** రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వికాస్మర్మత్ ఆదేశించారు.విపత్కర పరిస్థితుల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు సిబ్బంది అందరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.అందుకున్న సమస్యలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధి కారులకు ఆదేశించారు.35ఫిర్యాదులను స్పందన వేదికలో కమిషనర్ అందుకున్నారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను ప్రభావంతో నగరవ్యాప్తంగా కూలిన రోడ్ల పక్కన వృక్షాలను పూర్తిగా తొల గించాలని ,నగరవ్యాప్తంగా పారిశుద్య నిర్వ హణ పనులను చేపట్టాలని ఆదేశించారు.రానున్న భారీ వర్షాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వర్షాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పూడికతీత పనులు చేపట్టి నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్పందన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరీదేవి,కాశీవిశ్వేశ్వరస్వామి సన్నిధిలో స్వామి వారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు



**సంగం డిసెంబర్ 11 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని తిరమనకొండపైన రాజరాజేశ్వరీదేవి ,కాశీవిశ్వేశ్వరస్వామి సన్నిధిలో కార్తీమాసం చివరి సోమవారం స్వామి వారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాదిపతులు రాజరాజేశ్వనాందస్వామి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే భక్తులకు కార్తీక మాసం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు.లలితారుద్రహోమంలో పూర్ణాహుతి చేశారు.ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకున్నారు.

## సంగమేశ్వరుని సన్నిధిలో పండ్లతో శివలింగం ఏర్పాటు



**సంగం డిసెంబర్ 11 ప్రభాతవార్త** కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా సంగమేశ్వరుని సన్నిధి భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో పెద్దఎత్తున పండ్లతో శివలింగాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సంగమేశ్వరుని సన్నిధిలో స్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.మహిళలు ౼కార్తీక దీపాలు వెలింగించారు. హరహరమహాదేవ అంటు స్వామి వారి సన్నిధి మారుమ్రోగింది. ఆలయ కమీటి వారు భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సర్వేపల్లి నియోజక వర్గాన్ని అగ్రస్దానంలో నిలపడమే లక్ష్యం



**వెంకటాచలం డిసెంబర్ 11 ప్రభాతవార్త** రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో సర్వేపల్లి నియోజకవర్గాని అగ్ర స్దానంలో నిలపడమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొన్నారు.మండల పరిదిలోని ఎర్రగుంట వద్ద ఉన్న కమ్యూనిటి హాల్లో వెంకటాచలం మండలానికి సంబందించిన అసైన్డ భూములు సాగుచేసుకుంటున్న 2041 మంది రైతులకు 2193 ఎకరాలకు పట్టాలను మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి చేతులు మీదగా అందజేశారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ ఏరాష్ట్రంలో లేని విదంగా అసైన్మెంట్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పిడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు.ప్రతి అడుగులోను అన్నదాతలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టతున్నట్లు తెలిపారు.కోట్లాది రూపాయలు విలువ చేసే భూములకు హక్కులు కల్పిడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వెంకటాచలం మండలంలోని 450 మందికి 635 ఎకరాలు చుక్కల భూముల సమస్యను తోలిగించడం జరిగిందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో రైతులకు అసైన్డ్ పట్టాలు పంపిణి చేస్తుంటే ఓర్వలేక మాజీ మంత్రి సోమిరెడ్డి అదికారులను బెదిరించడం దారుణమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అసైన్డ్ భూములు సాగుచేస్తున్న ప్రతి రైతుకు పట్టాలు అందజేస్తామన్నారు. సాంకేతిక కారణాలు వలన జాబితాల్లో పేర్లు లేకపోతే అందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఈకార్యక్రములో తశీల్దార్ నరేష్,ఎంపీడివో ఎంపిపి మందా కవిత ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి,జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మండల వెంకటశేషయ్య వేమారెడ్డి రగనందన్రెడ్డి, మండల కన్వీనర్ మోహన్నాయుడు, పాల్గొన్నారు.

# 17న కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి రాక



**వెంకటాచలం డిసెంబర్ 11 ప్రభాతవార్త** నాలుగు రాష్ట్రాలకు సంబదించిన ప్రాంతీయ విద్యా కేంద్రం (రీజనల్ ఎడ్యుకేషన్ ఇన్ని ట్యూట్) ఎన్సీఈఆర్టీని కేంద్ర మంత్రి వెంకయ్యనాయడు,కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ 2004లో వెంకటాచలంలోని కనుపూరు బిట్ 2లో శుంకుస్దాపన చేశారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రాంతీయ విద్యా కేంద్రం ముందుకు సాగలేదు.17న స్దల పరిశీలనకు కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్,జిల్లాకు రావడంతో వెంకటాచలంలోని కనుపూరు బిట్ 2లోని కేంద్ర ప్రాంతీయ రీజనల్ ఎడ్యుకేషన్ ఇన్ని ట్యూట్ స్దలాన్ని పరిశీలించ నున్నారు.దీంతో అక్కడ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు.

కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ప్రాంతీయ విద్యా కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు.భవన నిర్మాణానికి స్దలం అవసరమని రైతులకు భూములకు ప్రభుత్వ నుంచి మంచి దర ఇప్పిస్తామని రైతులందరు విద్యా కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.అనంతరం నెల్లూరులోని విఆర్సి కళశాలో ప్రాంతీయ విద్యా కేంద్రము తాత్కాలిక భవనాలు ఏర్పాట్లును కలెక్టర్ పరిశీలించారు.

**17న రాష్ట్ర స్దాయి విద్యా సదస్సు**

కేంద్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ 17న జిల్లాకు రావడంతో నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ (జాతీయ స్దాయిలో పాఠ్యాంశాలకు కూర్పు)పై నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళా క్షేత్రంలో నిర్వహించే రాష్ట్ర స్దాయి సదస్సులో పాల్గొంటారని తెలిపారు.ఈ సదస్సుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు విద్యాశాఖ అదికారులు,ఏపిసీలు,ఆర్జేడిలు,డైట్ ప్రిన్సిపాలు ఆద్యాపకులు హాజరుకానున్నట్లు తెలిపారు.అయన వెంట మున్సిపాల్ కమిషన్ వికాస్ మర్మత్ డిఈఓ గంగా భవాని తహాశీల్దార్ నరేష్ పాల్గొన్నారు.

# యువత జాగ్రత్త



**నెల్లూరు క్రైమ్ ,డిసెంబర్ 11, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక పోలీసు పరిరక్షణలో ఉన్నటువంటి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్రెడ్డి ఈ స్పందనలో 125 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. న్యాయస్థానాల ఉత్తర్వులతో ముడిపడిన అతిసున్నిత(ప్రభుత్వ, ప్రైవేటు, భూ ఆస్తి, ఉమ్మడి స్థలాల) అంశాలలో న్యాయనిపుణులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎలాంటి అలసత్వం లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోండి, బ్యాంకులలో సబ్సిడీ లోన్లు ఇప్పిస్తామని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాల పేరుతో ఉపాధి కల్పిస్తానని నమ్మించి, యువతను పెడదోవ పెట్టించి లక్షలలో వసూళ్లు చేసి వారి పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలి, నమ్మి మోసపోవద్దు, మిస్సింగ్ ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే సాంకేతిక ఆధారంగా ఆచూకీ కనుగొని వారి తల్లిదండ్రులకు అప్పగించాలని తెలిపారు. అధిక కట్నం కోసం, చెడు వ్యసనాలకు బానిసై భార్యాబిడ్డలను నిర్లక్ష్యం చేయుట, అత్తింటి వారి వేదింపులకు గురవుతున్న మహిళా సమస్యలపై తక్షణం స్పందించి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదు కాబడిన దొంగతనం కేసులలో బృందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తును రికవరి చేసి బాధితులకు అందజేయాలని తెలిపారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో బ్యాంక్నందు లోన్స్, ఉద్యోగాలు, భర్త/అత్తారింటి వేదింపులు, సైబర్ దొంగతనం, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ఉద్యోగాలు, కుటుంబ కలహాలు, వృద్ద తల్లిదండ్రులు వేదింపులు నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి, క్రైమ్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేలో జిల్లాలో మొదటిస్ధానం సాధించిన ఆదానివరల్డ్ స్కూల్




**ముత్తుకూరు,డిసెంబర్11,ప్రభాతవార్త** ఎడ్యుకేషన్ టుడే కో నిర్వహించిన సర్వేలో 2023 సంవత్సరానికి గాను నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టులో గల ఆదానీ వరల్డ్ స్కూల్ నెల్లూరు జిల్లాలో నెం1 సిబిఎస్ఇ స్కూల్గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరియాల సత్యనారాయణ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాపరమైన అభివృద్ధి,ప్రణాళిక పరమైన బోధన,క్రీడలు,విద్య,మౌళిక సదుపాయాలు,సమాజసేవ,సమగ్ర అభివృద్ధి,సమాజసేవ,సమగ్ర అభివృద్ధి,సంపూర్ణ విద్య,విద్యార్ధుల మానసిక శ్రేయస్సు,విద్యార్ధుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ,అభ్యాసం మొదలైన విషయాల ఆధారంగా దేశంలోని మొత్తం 1850 పాఠశాలల నుంచి అత్యుత్తమ 400+ సిబియస్ఇ స్కూల్స్ ఎంపిక చేయబడ్డాయని,అందులో భాగంగా కృష్ణపట్నంలో గల ఆదానీ వరల్డ్ స్కూల్ నెల్లూరు జిల్లాలో మొదటిస్థానంలో రావడం గర్వంగా ఉందన్నారు.బెంగుళూరులోని దితాజ్ బెంగుళూరు ఎయిర్పోర్టులో నిర్వహించిన ఇండియా స్కూల్ మెరిట్ అవార్డ్ 2023 సోమవారం ప్రదానోత్సవం లో ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొని జ్ఞాపికను అందుకున్నారు.ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పోర్టు సీఈఓ జిజెరావు,ఉపాధ్యాయులు,సిబ్బంది హర్షం వ్యక్తం

## శివనామస్మరణతో మార్మోగిన సిద్దలయ్య కోన



**సైదాపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురం సమీపంలోని సిద్దలయ్య కోనలో వెలసి ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో నాల్గో కార్తీక సోమవారం సందర్భంగా తిరునాళ్లు నిర్వహించారు. దీంతో శివనామస్మరణతో సిద్దలయ్య కోన మార్మోగింది. ఈ ప్రాంతంలో స్వయంబులై వెలసి ఉన్న నవకోటి సిద్దేశ్వర, నవనాద సిద్దేశ్వర, సారంగ దళ స్వాములవారికి దేవరులు విశేష పూజ అలంకరణ నిర్వహించారు. అదే విధంగా కోన ఆవరణలో ఉన్న దక్షిణమూర్తి ఆలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం పూజ కార్యక్రమం చేశారు. సిద్దలయ్య కోనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ డేగ రమణ, కమిటీ సభ్యులు స్వామివార్లకు పట్టువస్త్రాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైదాపురం ఎస్సై చల్లా వాసు, పోలీసులను బందోబస్తుగా ఏర్పాటు చేశారు.

# జీజీహెచ్ని సందర్శించిన ఏడిఎల్ పద్మావతి



**నెల్లూరు, డిసెంబర్11, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని దుర్గామెటల్లో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిని అడిషనల్ డైరెక్టర్ లేప్రసి డాక్టర్ పద్మావతి నెల్లూరులోని జనరల్ హాస్పిటల్లో ఉన్న టిహెచ్వార్డును సందర్శించారు. అక్కడ రికార్డులను తనిఖీ చేసి మెడికల్ ఆఫీసర్కు,సిబ్బందికి లేప్రసీపై అనేక సూచనలు చేశారు. తరువాత డామియల్ ఫౌండేషన్ అర్బన్ లెప్రసీ,టీబీ సెంటర్ను సందర్శించి సత్రస చికిత్స జరిగిన రోగులను పరిశీలించారు.వారికి జరుగుతున్న వైద్యం గురించి,సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.అక్కడ వైద్య అధికారిని,ఏవో సతీష్ ఫిజియోథెరపిస్టు పీటర్ 5సంవత్సరాలలో జరిగిన పురోగతిని గురించి డాక్టర్ పద్మావతికి పిపిటి రూపంలో నివేదించారు.అనంతరం అక్కడజరుగుతున్న వివిధ రకాల పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు.తరువాత కోటమిట్టలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ను సందర్శించి అక్కడ వివిధ రకాల సేవల గురించి అడిగి ఆమె తెలుసుకున్నారు.ల్యాబ్ను వైద్య అధికారికి,సిబ్బందికి అనేక సూచనలు చేశారు.వారివెంట డిఎన్ఎమ్ఓ డాక్టర్ సురేంద్రబాబు,ఫిజియోథెరపిస్టు నరసింహులు, రంగనాయకులు, డిపిఏవో సుబ్బయ్య,రమణారెడ్డి ఉన్నారు.

## గుర్తుతెలియని వృద్దుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య



**సంగం డిసెంబర్ 11 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని కొండసమీపంలో ఒ గుర్తు తెలియని వృద్దుడు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకు న్నాడు. పురుగుల మందు త్రాగి అపస్మారక స్దితిలో ఉన్న ఆవృద్దుడ్ని స్దానికులు 108 అంబులెన్స్ ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిసింది. ఎంత కష్టం వచ్చిందో ఆ వృద్దుడికి ఇలా పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడంటు స్దానికులు వాపోయారు. పోలీసులు వృద్దుడు ఎవ్వరన్న విషయాన్ని ఆరా తీస్తున్నారు.

## రేబాల కాలువకు కోటి రూపాయాలు మంజూరు



**బుచ్చి డిసెంబర్ 11 ప్రభాతవార్త** రేబాల కాలువకు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోటి రూపాయాలు మంజూరు చేసినట్లు టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, వైసిపినాయకులు గుంటూరు వెంకటేశ్వర్లు తెలిపారు. రేబాల కాలువను పరిశీలించిన సందర్బంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతు శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద నుండి చెన్నూరురోడ్డు వరకు రేబాల కాలువ నిర్మాణానికి కోటి రూపాయాలు మంజూరు కావడం జరిగిందని, మరో వారం రోజులలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో బైపాస్‌రోడ్డులో సిమెంట్‌రోడ్డు నిర్మాణం కూడా మరో వారం రోజులలో ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో కోటయ్య తదితరులున్నారు.

## సోమశిల జలాలను ఉత్తర కాలువకు విడుదల చేయాలి



**కావలి రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త** సోమశిల జలాలను కావలి కాలువ ద్వారా ఉత్తర కాలువకు విడుదల చేసి ఆ కాలువ కింద వరి, ఆరుతడి పంటలు పండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి డిమాండ్ చేశారు. కావలి, జలదంకి, బోగోలు, దగదర్తి మండలాల వ్యవసాయ కార్మిక సంఘం, వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టి.మాల్యాద్రి మాట్లాడారు. సోమశిల ప్రాజెక్టులో, కనిగిరి రిజర్వాయర్‌లో, సంగం బ్యారేజిలో, అల్లూరు చెరువులో 40 టియంసిల నీరు ప్రస్తుతం వుందన్నారు. అంతేకాకుండా రెండు లక్షల బోర్లు కూడా వున్నాయన్నారు. ఉన్న నీటిని పొదుపుగా వాడి నాలుగు నెలలు వరి, ఆరుతడి పంటలు కావలి కాలువ కింద, ఉత్తర కాలువ కింద పండించుకోవాలని తెలిపారు. ఇప్పటికే పెన్నా నది నుండి సముద్రానికి నీరు వెళ్తుందన్నారు. ఈ ప్రాంతంలోని చిప్పలేరు నుండి కూడా నీరు వృధాగా పోతుందన్నారు. రైతులకు నీటిని పొదుపుగా వాడే విషయంలో అవగాహన కల్పించాలన్నారు. సోమశిల, ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో నీరు పారించి కావలి కాలువ, ఉత్తర కాలువ క్రింద పొలాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు పి.సీతారామయ్య, యం.రాధాకృష్ణయ్య, తుమ్మల వెంకయ్య, గోపసాని రమేష్, కె.జాన్, కె.రామస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారు



**కావలి, డిసెంబరు 11 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో ఈ సారి కూడా జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని, ఆయన వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డులో సోమవారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరిగారు. సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి అవగాహన కల్పించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేసి జగనన్న ప్రజల ప్రశంసల్ని అందుకున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఈ నియోజకవర్గం నుంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి మహిళా నేత పొనుగోటి అనూరాధ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంట్ లేకపోతే పెట్రోలు పోయడం లేదు



**కావలి, డిసెంబరు 11 ప్రభాతవార్త** కరెంటు లేకపోతే పెట్రోల్ బంకుల నిర్వాహకులు పెట్రోలు పోయడం లేదని, ఈ బంకులపై అధికారులు దాడులు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. పెట్రోల్ బంకుల నిర్వాహకుల చర్యల్ని నిరసిస్తూ సోమవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా మూడు రోజుల పాటు కరెంటు లేదన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని కావలి డివిజన్‌లోని పెట్రోలు బంకుల నిర్వాహకులు పెట్రోలు పోయకుండా స్తంభింపజేశారన్నారు. జనరేటర్, ఇన్వర్టర్లు వున్నప్పటికీ వాటిని ఉపయోగించకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురిచేశారన్నారు. జనరేటర్‌కు అయ్యే పెట్రోలు, డీజిల్ ఎవరు ఇస్తారని నిర్లక్ష్యంగా బంకుల నిర్వాహకులు సమాధానం చెబుతున్నారన్నారు. ఈ పెట్రోల్ బంకులపై సంబంధిత అధికారుల నిఘా కొరవడడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దాదాపు 75 శాతం పెట్రోలు బంకులన్ని ఎస్సీ, ఎస్టీల పేర్ల మీదనే వున్నాయన్నారు. కరెంటు లేకపోయినా జనరేటర్, ఇన్వర్టర్ ద్వారా పెట్రోలు పోసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తరచుగా ఈ బంకుల నిర్వహణ తీరుతెన్నులపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, యం.మోహన్‌రావు పాల్గొన్నారు.

## అద్దంలా మెరుస్తున్న సిసిరోడ్లు



**మర్రిపాడు, డిసెంబర్11, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నందవరం సచివాలయ పరిధిలోని పాతపంచాయతీ పక్కన ముస్లిం బజార్, శివాలయం మార్గంలో నాణ్యతతో కూడిన సిసిరోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు వైసిపి నేతలు ఒంటెద్దు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు నూనె లక్ష్మీప్రసాద్, మైనార్టీ నాయకులు షేక్‌ఖాదర్‌బాషాలు తెలిపారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నందవరం సచివాలయానికి జిజిఎంపి కింద ఎమ్మెల్యే మేకపాటి సహకారంతో నిధులు మంజూరు చేయడంతో సిసి రోడ్డు పనులు పూర్తిచేశామన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఇందులోభాగంగా భారీగా నిధులను సాధించి అబివృద్ధి పనులకు కేటాయిస్తున్నారని ఆయన నాయకత ్వంలో ఆత్మకూరు నియోజకవర్గం ప్రగతి పథంలో ముం దుకు సాగుతుందన్నారు. ఏళ్ళతరబడి రోడ్లు బాగా లేక వానాకాలంలో బురద రోడ్లపై గర్భిణీలు, పిల్లలు, వృద్ధులు కాలి నడకన నడవాలంటే భయపడేవారని ఆయా మార్గాల్లో సిసిరోడ్లు అద్దంలా మెరుస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసమే వైసిపి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుం దన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు ఎంపులూరి ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు



**చేజర్ల , డిసెంబర్11, ప్రభాతవార్త :** మండలంలోని చిత్తలూరు , చేజర్ల గ్రామాల్లో జొన్న, శనగ, మినుము పంటలను దెబ్బతిన్నవరినారుమడులను జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ మారుతిదేవి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఇటీవల తుఫాన్ వలన దెబ్బతిన్న పంటలను వ్యయసాయాధికారిని శైలజాకుమారి, సైంటిస్ట్ నాయక్ పరిశీలించారు. జొన్నలో కత్తెర పురుగు నివారణకు ఒక ఎకరాకు ఎమామెక్టిన్‌బె ంజోయమేట్ 120 గ్రాముల లేదా ఒక ఎకరాకి బేరాజైడ్ 400గ్రాములు పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. మినుములో ఎదుగుదల కోసం నీటిలో కరిగే మూడు 19 పొడిని ఒక లీటర్ నీటికి 10గ్రాములు, ఫార్మలా 4ను ఒక లీటర్‌కి 2.5గ్రాముల నీటికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శశిధర్, విఎఎలు రైతులు పాల్గొన్నారు.

## రుద్రకోట అయ్యప్ప స్వామి ఆలయానికి 5 లక్షలు విరాళం అందజేసిన కావ్య



**కావలి, డిసెంబరు 11 ప్రభాతవార్త** కావలి సమీపంలోని రుద్రకోట అయ్యప్ప స్వామి ఆలయానికి కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, పారిశ్రామికవేత్త, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి 5 లక్షల రూపాయలు విరాళం ప్రకటించి అందరి ప్రశంసలందుకున్నారు. అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, ప్రజలు కావ్యకు భారీ స్వాగతం పలికి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అయ్యప్ప స్వామిని దర్శించుకొని ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించి దాతృత్వాన్ని చాటచెప్పారు. పూజారులు, పండితులు ఆయనను ఆశీర్వదించారు.

## వెంటనే తుఫాన్ సహాయం అందించాలి



**తోటపల్లిగూడూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త** మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన వారికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల అధ్యక్షులు వేగూరు వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు, ఆటో యూనియన్ సీఐటీయు నాయకులు మారుబోయిన రాజా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రతినిధి కాల్తీరెడ్డి, రమణమ్మ, తమ తమ సందేశాలలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. తుఫాన్ నష్టపరిహారం అందరికి ఇవ్వాలని, మల్లిఖార్జునపురంలో గిరిజనులకు 25కేజీల వంతున బియ్యం ఇవ్వాలని, రైతాంగానికి విత్తనాలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని, వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరిన కుటుంబాలకు రూ.5వేలు వంతున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్లకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నేతలు ఈపూరు లక్ష్మయ్య, బండి శౌరి, కొరివి ప్రసాద్, తాళ్లూరు వెంకట సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అలసత్వం తగదు



**వరికుంటపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** బిఎల్‌ఓలు ఓట్ల మార్పులు, చేర్పుల్లో అలసత్వం వహించకుండా, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చేపట్టాలనీ తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు. స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో సోమవారం బిఎల్వోల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున మాట్లాడుతూ మార్పులు, చేర్పుల కోసం వచ్చే ప్రతి క్లైమ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే అప్రూవల్ ఇవ్వాలనీ సూచించారు. విధుల్లో బిఎల్వోలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. ఫారమ్-6, ఫారమ్-7 లకు సంబందించి ఆన్‌లైన్ లో నమోదు చేసుకున్న వారి వివరాలను సేకరించాలనీ సూచించారు. బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో వైయస్సాసీపీ జెండా ఆవిష్కరణ



**ఉదయగిరి, డిసెంబర్11, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైజగన్ అనే నినాదాలతో బస్టాండ్ సెంటర్ మారుమోగింది. వైయస్‌ఆర్‌సిపి పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని సీఎం వైయస్ జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలకు గుర్తుగా వైసీపీ జెండాను అభిమానుల మధ్య ఎగరవేయడం జరిగిందని చేజర్ల సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి, అక్కుల్‌రెడ్డి, ఉప్పుటూరి హరి, బాలిబోయిన శ్రీను, ముర్తుజా, యస్దానీ, రామయ్య, లక్ష్మయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఉదయగిరి ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య, వెంకటే శ్వర్లురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారనీ అధికారుల తీరు ......
## జగనన్నకు చెప్పేందేకు మరోమారు అధికారుల డుమ్మా



వరికుంటపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : జిల్లాకు సుదూర ప్రాంతం కావడంతో మేము ఆ ప్రభుత్వ కార్యాక్రమములో పాల్గొనక పోయిన అడిగేవారు ఎవరు లేరనే ధీమానో తెలియదు కానీ ప్రతి సోమవారం అధికారులు మాత్రం తమ పంధాను మాత్రం మార్చుకోకపోవడం అధికారులు తమ వృత్తి ధర్మంలో చూపుతున్న ప్రతిభను వేలకట్టవచ్చు...ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల వద్దకే అధికారులు వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసుకొని, సమస్యలను పరిష్కరించడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తు జగనన్న చెబుదాం(స్పందన) కార్యాక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజల నుండి అన్ని శాఖల అధికారులు హాజరై వినతులు తీసుకొని, పరిష్కారానికి కృషి చేస్తున్నామనీ గొప్పలు చెప్పుకుంటుంటే వరికుంటపాడు మండలంలో మాత్రం ఆ స్పందన లేదు, మేము లేము అనే విధంగా 11 గంటల సమయంలో నెమ్మదిగా సమావేశాన్నికి వచ్చారు. అందులో కూడా ఎదో గుంపులో గోవింద సామెతలా మండల అధికారులు రాకుండా ,కింది స్థాయి సిబ్బంది పంపిస్తూ ఆ కార్యక్రమాన్ని నీరు గారుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ తమ గోడు వినే వారు లేకపోతుండడంతో ప్రజలు నేరుగా జిల్లా కేంద్రం లో జరిగే స్పందనకు బారులు తీరుతుండడం విశేషం...అస్సలు కొన్ని శాఖలకు సంబందించిన అధికారులు ఇక్కడ ఉద్యోగం చేస్తున్నారో లేదో కూడా అర్థం కావడం లేదు..వారు మూడు నెలలకు ఓ సారి జరిగే మండల సర్వసభ్యసమావేశానికి రావడం..అప్పుడు హాజరూ వేయించుకోవడం వెళ్ళిపోవడం, మరి వారికి మండలంలో పని చేస్తున్నట్లు జీతాలు మాత్రం టంచన్‌గా అందుతున్నాయనీ, పని మాత్రం శూన్యం అని తెలిపోతుంది. ఇలా మండలంలో పని చేసే అధికారులు వ్యవహరిస్తుండడం తో సామాన్యులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కోంటున్నారు. కనీసం జగనన్నకు చెబుదాం కార్యాక్రమాన్ని కూడా మండల అధికారులు పక్కాగా నిర్వహించలేకపోవడాన్ని జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలనీ మండల ప్రజానీకం కోరుతున్నారు.

## తినుబండారాల్లో నాణ్యత పై నివేదికలు అందజేత



**వరికుంటపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ ఆదేశానుసారం విద్యార్థుల్లో తినుబండారాలు విషయంలో, శుభ్రత పట్ల అవగాహన, మ హిళల పట్ల గౌరవం ,మత్తు పదార్థాల భారిన పడకుండా విద్యార్థులకు ఉపాధ్యాయులు కల్పించే అవగాహన పై పరిశీలన చేసి నివేదికలను అందజేయమనీ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్‌ప్రొటెక్షన్ ఫోరం కు సూచించగా అందులో భాగంగా వరికుంటపాడు మండలంలో సంస్థ రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకటమోహన్ ఆధ్వర్యంలో గత నెల 22 వ తేది నుండి డిసెంబర్ 8 వతేది వరకు మండలంలోని అన్ని ఉన్నత, ప్రాధమిక పాఠశాలలో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం విద్యార్థులతో మమేకమై వారికున్న సంబందిత విషయాలపై అవగాహన కలిగివున్నారో విచారించారు. ఈ విచారణ నివేదికలను సోమవారం జిల్లా సివిల్ సప్లై అధికారి టి.వెంకటేశ్వర్లు కు సంస్థ వరికుంటపాడు మండల ప్రెసిడెంట్ డి.మహేష్ అందజేశారు. ఈ నివేదికలను రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ కు అందజేసి విద్యార్థుల్లో మరింత అవగాహన కలిగేలా చూడాలని వారు కోరారు.

## కార్తీక వనభోజనాలు నిర్వహించిన ఎల్డర్స్ క్లబ్



కావలి, డిసెంబరు 11 ప్రభాతవార్త కావలి పట్టణ ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కులాలకు అతీతంగా కార్తీక వనభోజనాల్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. కావలి చెరువు సమీపంలోని లక్ష్మీ నరసింహస్వామి గుడి సమీపంలో వృక్ష సముదాయం వద్ద కార్తీక వనభోజనాలు అత్యంత ఉత్సాహంగా ఏర్పాటు చేశారు. వినోద కార్యక్రమాలు, ఆటల పోటీలు, ప్రభోదాత్మక పాటల ఆలాపనల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. ఎల్డర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, అధ్యక్షులు జె.బి.యం.నాయుడు, ఉపాధ్యక్షులు కె.గోపీకృష్ణ, చాకలకొండ శారద, పార్వతీశంకర్, తెలనాకుల విద్యావతి, మాకినేని అరుణ, సుగుణల నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ఎల్డర్స్ వయసుకు తగినట్టు వివిధ వినోదభరిత ఆటల పోటీల్ని స్త్రీ, పురుష విభాగాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ప్రముఖ గాయకుడు ఘంటసాల ఎ.రామచంద్రరావు, ప్రముఖ గాయని ఉమాశర్మలు పాడిన పాటలు అందర్ని ఆకట్టుకున్నాయి. గిరిజన కాలనీ వాసులకు అన్నసంతర్పణ, వస్త్రదానం చేశారు. ప్రముఖ ఎరువుల వ్యాపారి బచ్చు వీరాస్వామి దంపతులకు చిరుసత్కారం చేశారు. ఈ సందర్బంగా నిర్వాహకులు మాట్లాడారు. కులాలకు అతీతంగా ఎల్డర్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ క్లబ్ ఆధ్వర్యంలో వృద్దాశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై విద్యార్థులు దృష్టి పెట్టాలి



కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త : సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కళాశాల యాజమాన్యం సహకారంతో వివిధ ప్రావీణ్యాలతో ఇంజనీరింగ్ విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇటువంటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రదర్శించి సాంకేతికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి అనర్గళంగా, ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ డేటా సైన్స్ విభాగాధిపతి టి. సాయిప్రసాద్, వి. చైతన్య, ఎం. వెంకటేశ్వర్లు, ఎస్. హరికృష్ణ, పి. జయసూర్య, విద్యార్థులు ఉన్నారు.

## సోమశిల జలాల్ని కావలి కాలువకు విడుదల చేయాలి



**కావలి, డిసెంబరు 11 ప్రభాతవార్త** సోమశిల ప్రాజెక్టు నీటిని కావలి కాలువకు వెంటనే విడుదల చేయాలని సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, వైస్ ఛైర్మన్ పి.మధురెడ్డి, కావలి కాలువ మాజీ డిసి ఛైర్మన్ పూనూరు భాస్కర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. సోమ వారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా కండ్లగుంట మాట్లాడారు. డెల్టా, నాన్ డెల్టా పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయ వద్దన్నారు. కావలి కాలువ కింద లక్ష ఎకరాలు ఆయకట్టు వుందన్నారు. 75 వేల ఎకరాలు స్థిరీకరణ చేసిన ఆయకట్టు అన్నారు. కనీసం ఈ 75 వేల ఎకరాలకు సోమశిల జలాలను అందజేయాలన్నారు. ఈ 75 వేల ఎకరాలకు 7.5 టియంసిల నీరు అవసరం వుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి కావలి కాలువకు నీరు వదిలి రైతులను ఆదుకోవాలన్నారు. సిబిఆర్ మాజీ ఛైర్మన్ స్వర్ణ కొండపనాయుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు దశయ్యానాయుడు, రైతు నాయకులు లింగంగుంట తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**బిట్రగుంట, డిసెంబరు 11 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తీక మాస చివరి సోమవారం కావడంతో జరిగిన సత్యనారాయణస్వామి వ్రతంలో సామూహికంగా దంపతులు పాల్గొని వ్రతాన్ని నిర్వహించారు. వ్రతం అనంతరం కార్తీక మాస వనసహపక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా వనసహపక్తి భోజనాలలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలతో పాటు భోజనాలను స్వీకరించారు. ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్‌సాగర్ ఆధ్వర్యంలో సాయి సేవకులు పాల్గొని తమ సేవలను అందించారు.

## హైవేపై లైట్లు వేయకుంటే ఆందోళనకు సిద్ధం

### ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు



**బుచ్చి డిసెంబర్ 11 ప్రభాతవార్త** హైవేపై లైట్లు వేయకుంటే ఆందోళనకు సిద్ధపడతామని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు హెచ్చరించారు. టోల్‌ప్లాజా వద్ద మేనేజర్‌తో ఈవిషయమై ఆయన మాట్లాడా రు.రే బాల, మఠం,కాగులుపాడు, చెల్లాయపాళెం,కనిగిరి రిజర్వాయర్ వద్ద హైవేలో లైట్లు ఏర్పాటు చేసి వాటిని రాత్రి సమయంలో వెలగిచకుండా ఉండడం ఏమిటని వారు ప్రశ్నించారు. లైట్లు లేనందున వాహనాలు వేగంగా రావడం రోడ్డు దాటుతు ప్రజలు ప్రమాదాలకు గురౌతున్నారని చెప్పారు. వెంటనే టోల్‌గేట్ యాజమాన్యం,హైవే అధికారులు లైట్లు వేయకుంటే ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట వైసిపినాయకులు లఘంతోటి మస్తానయ్య,శ్రీహరి తదితరులున్నారు.

## వైసిపి కి రాజీనామా చేసిన తిరువాయిపాటి నందకుమార్



**బుచ్చి డిసెంబర్ 11 ప్రభాతవార్త** జొన్నవాడ దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్,బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సి డైరక్టర్ తిరువాయిపాటి నందకుమార్ తన పదవులకు రాజీనామా చేశారు. అలాగే వైసిపికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లా పార్టీ అద్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపించినట్లు తెలిపారు. అలాగే జొన్నవాడ దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ రాజీనామా లేఖను ఆలయ ఇఒకి పంపించడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో వెంకురెడ్డి, శ్రీనివాసులు,కిషోర్‌కుమార్ ఉన్నారు.

## మృతి చెందిన గిరిజనుడికి నివాళులర్పించిన పసుపులేటి



**బిట్రగుంట, డిసెంబరు 11 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట రామస్వామిపాళెంలోని గిరిజన కాలనీకి చెందిన గిరిజనుడు చౌటూరి సూలమయ్య అలియాస్ శివయ్య దగదర్తి మండలం ఉలవపాళ్ళ పెట్రోల్ బంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని పసుపులేటి సుధాకర్‌రావు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. పొట్టకూటి కోసం వెళ్తున్న గిరిజనుడు దురదృష్టవశాత్తు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ అదే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పాముల మస్తాన్ కుటుంబాన్ని కూడా సందర్శించి మస్తాన్‌కు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు తన ట్రస్ట్ చేయూతనిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు, కావలి డివిజన్ అంబేద్కర్ మిషన్ కన్వీనర్ బత్తుల రవిచంద్ర, పీట్ల ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వెళ్తున్న స్వాముల పూజలో పాల్గొన్న అళహరి సుధాకర్



**కావలి రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామంలో జనసేన నాయకులు బాలు, ఇతర స్వాములు దీక్ష పూర్తి చేసుకొని శ్రీశైలంకు వెళ్తున్న సందర్భంగా సోమవారం కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ స్వాములను కలిసి వారికి పూలమాలలు వేసి పండ్లు అందజేసి గురుస్వాముల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి రూరల్ మండల అధ్యక్షులు గుడిపల్లి వెంకయ్య, ఉపాధ్యక్షులు వాయిల వెంకయ్య, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, కోఆర్డినేటర్ సుధీర్, నాయకులు శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కాలనీకి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

**కావలి రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డు దివ్యాంగుల కాలనీకి తక్షణం విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కాలనీలో వెలుగులు నింపాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు డిమాండ్ చేశారు. మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులతో కలిసి దివ్యాంగుల కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేశారు. అనంతరం ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ దివ్యాంగుల కాలనీ ఏర్పడిన నాటి నుండి సరైన రోడ్లు కానీ, డ్రైనేజి కానీ, విద్యుత్ లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సమస్యలపై ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేసినా ఈ కాలనీని పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా ఈ కాలనీ ఇంకా అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు కానీ మమ్మల్ని పరామర్శించిన దాఖలాలు కూడా లేవన్నారు. ఈ ప్రభుత్వ వైఖరి బాగాలేదని మున్సిపల్ కమిషనర్‌కు కూడా పలుమార్లు తెలియజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ స్తంభాలు కొన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ ఇంత వరకు విద్యుత్ వైర్లు లాగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కనీసం తుఫాన్ నిధుల నుండి అయినా నాలుగు స్తంభాలు వేసి ఇళ్ల మీద వెళ్తున్న విద్యుత్ లైన్‌ను తొలగించాలన్నారు. రోడ్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు ఇనాయిత్ హుస్సేన్, బి.వేణు, మాల్యాద్రి, ఎస్.కె.బాషా, ఎస్.రామయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ భక్తి గీతాల్ని ఆవిష్కరించిన మంత్రి కాకాణి



**కావలి రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్విఫ్ట్ టీమ్ సహకారంతో టివి సువార్త గాయకులు పాడేటి థామస్ స్వరపరిచి ఆలపించిన క్రిస్మస్ గీతాల్ని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. రాబోయే రోజుల్లో పాడేటి థామస్ మరెన్నో భక్తి గీతాలు పాడాలని అభినందించారు. అనంతరం యుట్యూబ్, అన్ని టివి ఛానల్స్ ద్వారా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్విఫ్ట్ టీమ్ సభ్యులు, విశ్రాంత ప్రిన్సిపాల్ పోతిపోగు కృపారావు, క్రైస్తవ నాయకులు డాక్టర్ కందే అబ్రహం దౌని, నెల్లూరు జిల్లా క్రిస్టియన్ మైనార్టీ డైరెక్టర్ లక్కు స్వరాజ్, డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, నూతన గీతం సంగీత దర్శకులు యస్.ఆర్.చైతన్య, బిళ్ళ డేవిడ్, పాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పూలబొకె అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 11, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్లమెంటులో రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడప విమానాశ్రయంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(ఎఫ్టిఐ) ఆమోదించబడి ఉంటే పనితీరు వివరాలు తెలియజేయాలన్నారు. విమానయాన కోర్సుల శిక్షన ఖర్చులు, ముఖ్యంగా పైలట్లకు సంబంధించిన కోర్సులపై ఆరా తీశారు. ఈ రంగంలో పైలట్లకు భారీ డిమాండ్ ఉన్న దృష్ట్యా విమానయాన కోర్సుల ఖర్చులను తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ వీకే సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కడపలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటుకు జూన్ 2022లో ఎయిర్‌పోర్టులో అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)టెండర్లు నిర్వహించి ఒక సంస్థను ఎంపిక చేసిందన్నారు. కడపలో ఎఫ్‌టీఓ నిర్మాణంలో ఉందన్నారు. ఏవియేషన్ కోర్సులు, ప్రత్యేకించి కమర్షియల్ పైలట్ లైసెన్స్(సీపీఎల్)పొందే ఫ్లయింగ్ ట్రైనింగ్ కోర్సు అత్యంత సాంకేతికమైందన్నారు. శిక్షకు అయ్యే ఖర్చు విమానంలో ఉపయోగించే ఇంధన ధర, శిక్షణ కోసం దేశంలో ఉపయోగించే దేశ విదేశాలలో తయారు చేయబడిన విడి భాగాలు, శిక్షణ కోసం దిగుమతి చేసుకున్న విమాన అనుకరణ యంత్రాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏవియేషన్ కోర్సుల వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సరళీకృత ఫ్లయింగ్ శిక్షణకు పలు చర్యలు తీసుకుందన్నారు. సంస్థలకు(ఎఫ్‌టీఓలు) విమానాశ్రయ రాయల్టీ రద్దు చేశామన్నారు. తక్కువ ధరలకే భూములను అద్దెకు ఇచ్చినట్లు వివరించారు. ఎఫ్‌టీఓలకు ఎ లాంటి అదనపు ఛార్జీలు లేవన్నారు. మెయింటినెన్స్, రిపేర్ ఓవర్‌హాలన(ఎమ్మార్వో)పై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించామన్నారు. ఇంధన ఖర్చులు తగ్గించేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్) గుజరాత్ రాష్ట్రం వడోదర లోని కోయాలి వద్ద ఏవీగ్యాస్ రిఫైనరీ ప్రారంభించిందన్నారు. ఇక 2021-22లో ఏఏఐ పది విమానాశ్రయాలలో పదిహేను ఎఫ్‌టీఓ స్లాట్‌లను ఆమోదించిందని, వాటిల్లో ఏడు ఎఫ్‌టీఓలు పని చేస్తున్నాయన్నారు.మరికొన్నింటి ద్వారా శిక్షణ సామర్థ్యం పెరిగి శిక్షణ ఖర్చులు తగ్గుతాయన్నారు.

## చెరువులకు మరమ్మత్తులు చేయాలి



**వెంకటాచలం డిసెంబర్ 11 ప్రభాతవార్త** మీచాంగ్ తుపాన్ కారణంగా వెంకటాచలం మండలంలో అనేక చెరువులు మరమ్మత్తులకు గురైనాయని వెంటనే మరమ్మత్తులు చేయాలని సర్వేపల్లి జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్‌నాయడు పేర్కొన్నారు.మండల పరిదిలోని ఇడిమేపల్లి,సర్వేపల్లి ఎర్రగుంట,చెరువులను పరిశీలించారు.మీచాంగ్ తుపాన్ కారణంగా చెరువులు మరమ్మత్తులకు గురికావడం జరిగిందిని వెంటనే ఇరిగేషన్ అదికారులు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహణ పెంచేందుకే యాత్ర



**కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త** :కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ , వెలుగు, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు ఈ యాత్రకు సంబంధించిన పూర్తి వివరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టిగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 17వ తేది నుంచి ఐదు రోజుల పాటు కోవూరు మండలంలో ఈ వికసిత భారత్ సంకల్ప యాత్ర అన్ని పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక వాహనం వస్తుందని, ఆ వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే వీడియో కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాల ద్వారా లబ్ది పొందిన వారిని గుర్తించి మేరీ కహానీ, మేరీ జవానీ కార్యక్రమం ద్వారా వారి విజయగాధలను వీడియో షూట్ చేయాలన్నారు. వీటితో పాటు ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పోషణ్ అభియాన్, భేటీ పడావో- భేటీ బచావో పథకాలు, వెలుగు ద్వారా అందిస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న రైతుభరోసా పథకాలపై సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఒక ప్రణాళికబద్ధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఏపీఎం వెంకటస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్న, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## కోవూరు ఏఎంసీ చైర్మన్‌చే ప్రత్యేక పూజలు



**కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో కార్తీకమాస ఆఖరి సోమవారం సందర్భంగా కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలను చేపట్టారు. త్వరలో ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త :** రైతు సంక్షేమానికి ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోవూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో సోమవారం ఇటీవల తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న నారుమడులకు, నాట్లు కారణంగా నష్టపోయిన రైతులకు కేఎన్ఎం 1638 రకం వరి విత్తనాలను 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నాయని, అవి సరికాదన్నారు. ఈ తుఫాన్ కారణంగా నార్లు పోసి నాట్లు వేసిన రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ నష్టపోయిన రైతులు తమ ఆధార్ కార్డుతో సంబంధిత గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు,రైతులు ఉన్నారు.

## సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతులు అవగాహన చేసుకోవాలి



**వేగూరు(కోవూరు,) డిసెంబరు 11 ప్రభాతవార్త** :గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా పాడిరైతులు ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని వేగూరు పశు వైద్యాధికారి డాక్టర్ షబానా తెలిపారు. కోవూరు మండలం వేగూరు పశు వైద్యశాలలో పశు విజ్ఞానబడి కార్యక్రమాన్ని రైతుల కొరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని సచివాలయాల్లో పశు సంవర్ధకశాఖకు సంబంధించి పశు సహాయకులు ఉన్నారని, పాడి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే వారికి తెలియజేయాలన్నారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో 1962 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి పశు అంబులెన్స్ సేవలను కూడా వారు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా అందిస్తున్న పెయ్యదూడల పథకంపై పాడిరైతులు దృష్టి పెట్టి మేలుజాతి పశు ఉత్పత్తి జరిగేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## పిల్లల్లో చురుకుదనం భేష్



కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త :కోవూ రు మండలం పెళ్లకూరు కాలనీలోని అంగ న్‌వాడీ కేంద్రాలను సోమవారం కందుకూరు సీడీపీవో శర్మిష్టా , నెల్లూరు అర్బన్ ఏసీడీపీవో లక్ష్మీదేవిలు ఆకస్మికంగా పరిశీలన చేప ట్టారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా వి ద్యార్థులు వారు అడిగిన ప్రశ్నలకు సమాధా నాలు చెప్పి వారిని ఆశ్చర్యపడేలా చేశారు. ఈ కేంద్రాల్లో చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి కేంద్రంలో చిన్నారి యొక్క బరువు, ఎత్తులు ప్రతి నెల పరిశీలించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త గృహ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించి గర్భవతులు, బాలింతల్లో పౌష్టికాహారంపై మరింత అవగాహన పెంచాలన్నారు. కోవూరు సీడీపీవో జ్యోతి, ఏసీడీపీవో అరుణ, సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## సంక్షేమ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలోనే



**కోవూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఒక వైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయం-లో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్ట సుఖాలను తెలుసుకుని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చడమే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఐదు సంవత్సరాలు పరిపాలించిన ఓ మహనీయుడు ఈ రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వెళ్లాడన్నారు. అందుకే ఆ వ్యక్తిని ప్రజలు ఛీకొట్టి 151 స్థానాలను వైసీపీకి ఇచ్చారన్నారు. అటువంటి వ్యక్తి మరలా ముఖ్యమంత్రి కావాలనే తపనతో వస్తున్నాడని అటువంటి మాయలోడిని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు రాష్ట్రంలో 87 శాతం మంది కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు.. గతంలో గెలిచిన శాసనసభ్యులు అనంతరం ఏనాడు కూడా ఇంటింటికీ వెళ్లిన దాఖలాలు లేవన్నారు. అటువంటి దానిని తిరగరాసి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం ద్వారా ఏయే పథకాలు అందిచారో వారికి వివరించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు..భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు... ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. అటువంటి వ్యక్తికే మరలా పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని మరలా ఎన్నికల్లో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారుకోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ,ఏపీలో తలసరి ఆదాయాన్ని గత ప్రభుత్వ పాలనలో 17వ స్థానంలో ఉండగా ప్రస్తుతం దానిని 9వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ముఖ్యంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ఇంటి ముంగిటికే పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి దీంతో పాటు వైఎస్సార్ పీపుల్స్ క్లినిక్‌లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి ఆరోగ్య, సంక్షోభ కార్యక్రమాలు ప్రజల ముంగిటికే తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో పింఛన్ కోసం గంటల తరబడి ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ప్రతి నెల1వ తేదినే వేకువజామునే ఇంటి తలుపు తట్టి పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, నేతలు నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అంతకుముందు సచివాలయంలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, నాగార్జున, తదితరులు ఉన్నారు.

